
# ఏడో నెంబర్ ప్లాట్ ఫాం

కోరం రాజబాబు



ఆకాశాన్ని నల్లటి మేఘం కప్పేయటంతో ఒక్కసారిగా ఈదురుగాలులు సుళ్లు తిరుగుతూ బెజవాడ నగరాన్ని చుట్టుముట్టాయి. ఒకటిరెండు ప్లాట్‌ఫాంలు తప్ప మిగిలినవన్నీ దాదాపు జనసంచారం లేక ఖాళీ అయిపోయాయి. ఏవో రెండు మూడు ఎక్స్‌ప్రెస్ రైళ్లు మాత్రమే రావలసి వుండటంతో ఆరెండు ప్లాట్‌ఫాంలలో మాత్రం సందడి వుంది. టిఫిన్స్ అమ్మేవాళ్లు తోపుడు బళ్లతో రెడీగా వున్నారు గోదావరి ఎక్స్‌ప్రెస్ కోసం.



**జర్నలిజమంటే ఇష్టం**

**మి**నీషా లాంబా అందాలు ఆరబోయడంలో దిట్ట. మోడలింగ్‌లో మంచి పేరు తెచ్చుకుంది. ఇంగ్లీష్ ఆనర్స్ చదివింది. క్యాడ్‌బరి యాడ్‌లో అందరి దృష్టిని ఆకర్షించింది. మోడలింగ్‌లోకి రాకపోతే జర్నలిస్ట్ అయ్యేదట. అందులోనూ వార్ జర్నలిజమంటే చాలా ఇష్టమట! ప్రస్తుత సమాజానికి జర్నలిస్ట్‌లే కళ్ళూ ముక్కూ చెవులట! ప్రీతిజింటా అంతటి నటి కావాలని కోరికట. ఆమె తండ్రి హోటల్ బిజినెస్‌లో వుండడం వల్ల మినీషాకి దేశమంతా చూసే అవకాశమొచ్చింది. మనుషుల స్పందనలను, ముఖ కవళికలను సులభంగా గ్రహించగలను కాబట్టి తాను మంచి నటి కాగలనని ఆమె విశ్వాసం. ఇంత చేస్తే ఇప్పటికి ఆమెకి వచ్చిన సినిమా ఛాన్స్ ఒకే ఒక్కటి.

అర్ధరాత్రి పన్నెండుకు దగ్గరగా వుండగా పెద్దగా కూత వేస్తూ గోదావరి ఎక్స్‌ప్రెస్ వచ్చి ఆగింది. అంతవరకూ ఉధృతంగా ఉన్న ఈదురుగాలి వేగం తగ్గటంతో వాన చినుకు సన్నగా మొదలైంది. ప్రయాణీకుల్లో ఒకటే కంగారు.

టిఫిన్స్ అమ్మే బళ్లవద్ద తోపుడు ఎక్కువయింది. వర్షం నెమ్మదిగా పెరిగిపోతుంటే రైలు దిగిన ప్రయాణీకులంతా తిరిగి రైలులోకి వెళ్లిపోవడంతో తోపుడు బళ్ళన్నీ పక్కకు సర్దుకున్నాయి.

అంతవరకూ ఆ ప్లాట్‌ఫాం మీద చివర ఉన్న సిమెంటు బల్లపై కూర్చున్న వ్యక్తి లేచి ఓవర్‌బ్రిడ్జి పైకి వెళ్ళి ఏడో నెంబరు ప్లాట్‌ఫాం వైపు కదిలాడు. ఆ ప్లాట్‌ఫాం దాదాపు చీకటిలో వుంది. కాస్త దూరంగా ఓ లైటు తప్ప ఒక్క మనిషీ లేడక్కడ. వాన ఆగకుండా కురుస్తూనే వుంది. ప్రక్క ప్లాట్‌ఫాం మీద గూడ్స్ బండి కూత వాన జోరులో కలిసిపోయి వింతగా వినిపించడంతో ఓ క్షణం ఆగి వెంటనే ముందుకు కదిలాడు. ఆ ప్లాట్‌ఫాం మీదున్న సిమెంటు బెంచీలన్నీ ఖాళీగా ఉన్నాయి. చివర్న ఉన్న బెంచీ వరకూ వెళ్ళి అక్కడ కూర్చున్నాడతను. అతనికి ఇలా రావటం కొత్తకాదు. చాలా రోజులుగా వస్తూనే ఉన్నాడు. చలికాస్త ఎక్కువ కావటంతో సిగరెట్ వెలిగించాడు. తల వెనక్కి వాల్చి ఏవో ఆలోచనల్లో మునిగిపోయాడు.

* * *

అతని పేరు అరవింద్. ఆవేశం ఎక్కువ. క్షణం సక్రమంగా ఆలోచించలేని మనస్తత్వం. ఒట్టి అసహనం. ప్రతి సంఘటన పైనా, ప్రతి స్పందన పైనా అసహనం. నందిని అతని భార్య. పట్టుపట్టి మరీ పెళ్లిచేసుకున్నాడామెను. మాట్లాడినా.. మౌనంగా వున్నా తప్పు పట్టే మనస్తత్వం అతనిది. పెళ్లయిన తొలి రోజులు బాగున్నాయి. ఎప్పుడూ అంతే! తొలి జ్ఞాపకాలే ప్రతి జంటకూ మిగిలిపోతాయి.

అరవింద్..! ఎప్పుడూ ఉద్రేక స్వభావంతో వుండే ఓ డిఫరెంట్ క్యారెక్టర్. ఆడవాళ్లు అస్సలు అర్థం కారని ఆడిపోసుకోవడం అలవాటైన మగాళ్లకు అరవింద్ లాంటి అర్థం కాని వ్యక్తులు చాలామంది ఉంటారంటే మేల్ ఇగో ఒప్పుకోదు. నిజం నిక్కచ్చిగా చెప్పాలంటే మగాళ్ల స్వభావాలే అర్థం కావు. నందినికి ఎంత ప్రయత్నించినా అరవింద్ మనస్తత్వం అర్థం కాకపోవటానికి అతని ప్రవర్తనే కారణం. భార్యాభర్తల మధ్య సంకేతాలు సున్నితంగా వుంటేనే బాగుంటాయి. పైగా అందమైన స్త్రీ పురుషుల మధ్య ఇంకా బాగుంటాయి.

అరవింద్‌కు ఓ గొప్ప ఫీలింగ్ వుంది. హాండ్‌సమ్‌గా వుంటానని, స్త్రీ అతని అందం పట్ల పడిచస్తుందని తనలో తానే మురిసిపోవడం.. తన అందం పట్ల తనే ముగ్ధుడవ్వటం.. ఇవన్నీ అతనిలో ఉన్న లక్షణాలు.

అలాంటి వ్యక్తుల్ని 'నార్సిసస్' అంటారు. అందుకే.. ఆ లక్షణాలన్నీ బహిర్గతం చేయడం అలవాటు చేసుకున్నాడు అరవింద్. నందిని సౌందర్యరాశి అని అతనికి తెలుసు. నిజం ఒప్పుకోవాలంటే అతని మనసు అంగీకరించదు. నిజానికి స్త్రీ సౌందర్యం గురించి అతనికి పెద్దగా ఆసక్తి లేదు. తను కోరుకున్నప్పుడు ఆమె కేవలం స్త్రీ అయితే చాలు. భార్యను కూడా అదే స్థాయిలో వూహించాడు. ఉంచాలనుకున్నాడు. అవసరానికి మాత్రమే ఆమె అందుబాటులో ఉంటే చాలనుకున్నాడు. అతని పక్కన పడుకోవాలన్నా పర్మిషన్ తీసుకోవాలనే ఆంక్షలు ఆమెకు విధించాడు. ప్రతి క్షణం డామినేట్ చేస్తూ వేధించాడు. కొంతకాలం అవన్నీ భరించిందామె. క్రమేపీ ఆమె ఆలోచనలు మారిపోయాయి. నెమ్మదిగా అతని అహంకారం మీద దాడిచేయడం ప్రారంభించింది. తన శరీరం మీద విపరీతమైన మమకారం పెంచుకున్న భర్తకు దూరంగా ఉండాలనుకుంది. అతనితో పంచుకోవాలనుకున్న ప్రతి దానికీ ఫుల్‌స్టాప్ పెట్టేసింది. అయినా అతను మారలేదు. అతని ఆలోచనలు మారలేదు. భార్య ఉన్నా దగ్గరగా వెళ్లలేని అహం. తన సొత్తు కాబట్టి తన కోసం ఎప్పుడైనా అందుబాటులోనే ఉంటుందన్న నమ్మకం. అర్ధరాత్రి దాకా ఎక్కడెక్కడో తిరిగి ఇంటికి చేరితే భార్య దారిలో కొస్తుందన్న భ్రమ. అందుకే బెట్టుచేశాడు. ఒంటరి తనాన్ని కోరుకుంటే ఆమె సానుభూతి దొరుకుతుందని, తిరిగి తన కంట్రోల్‌లోకి వస్తుందని ఆశించాడు.

* * *

చప్పుడు చేస్తూ ఏడో నెంబర్ ప్లాట్‌ఫాం పైకి వచ్చిన గూడ్సురైలు అరవింద్ ఆలోచనలకు అంత రాయం కలిగించడంతో ఈలోకంలోకి వచ్చాడు. చాలారోజులుగా ఈ ప్లాట్‌ఫాం మీదకు వస్తూనే వున్నాడు. అసహనంతో ఏదీ ఆలోచించలేని స్థితిలో ఉన్న అరవింద్‌కు రైల్వేస్టేషన్ దారి చూపించింది. రోజూ అర్ధరాత్రి దాటేవరకూ ప్లాట్‌ఫాంపై ఉండటం అలవాటుగా మారింది. ఉన్నట్టుండి ఆకాశంలో మెరుపు తళుక్కుమనడంతో కళ్లు పెద్దవి చేసి చుట్టూ చూశాడు. అంతా చీకటి. వాన ఉధృతి కాస్త తగ్గింది. చలి పెరగడంతో రెండు కాళ్లూ మడిచి సిమెంటు బల్లపై పెట్టుకుని మోకాళ్లమీద తల ఆన్చి కూర్చున్నా డతను. టైం చూశాడు. వాచ్‌కు రేడియం లేదు. దాంతో టైం ఎంతయ్యిందో అర్థం కాలేదతనికి. అల వాటైన ప్రాంతం కాబట్టి-దాదాపు ఒంటిగంట దాటి ఉండొచ్చని అనుకున్నాడు.

ఏవో ఒకటో, రెండో ప్యాసింజర్‌రైళ్లు దూరంగా ఉన్న ప్లాట్‌ఫాంలపై ఆగిన శబ్దం తప్ప మరేవిధమైన అలికిడి లేదు. అంతలో ఓ సన్నటి మెరుపు వెలుగు కుమ్మరించింది. ఆ వెలుతురులో అరవింద్‌కు నాలుగు సిమెంటు బల్లల అవతల ఎవరో ఉన్నట్టు కనిపించింది. వర్షం జల్లు ప్లాట్‌ఫాం మీదకు రావ డంతో రైల్వేస్టేషన్‌ను నమ్ముకున్న అనాథ పిల్లలంతా ఒకటో నెంబర్ ప్లాట్‌ఫాం మీదకు చేరిపోయారు. దాంతో అంతా నిర్మానుష్యం. నెమ్మదిగా అటువైపు కదిలాడతను. ఆకాశంలో మెరుపులు అప్పుడ ప్పుడూ తళుక్కుమంటూనే వున్నాయి. మరోసారి తళుక్కుమన్న మెరుపు వెలుగులో చూశాడతను. మోకాళ్ల వరకూ లంగా పైకి లేచి అర్ధ నగ్నంగా ముసుగుతన్ని పడుకున్న అమ్మాయిని. క్షణం సేపు ఉద్వేగానికి లోనయ్యాడు. ఆ అమ్మాయి వైపు అలా చూస్తూనే వుండిపోయాడు.

ప్లాట్‌ఫాం మొత్తం ఓసారి చూశాడతను. మను షుల జాడలేదు. అతనిలో సహజంగా ఉన్న కోర్కెలు తన్నుకొచ్చాయి. అర్ధనగ్నంగా ఆ అమ్మాయి కాళ్ల దగ్గర కూర్చున్నాడు. వూపిరి వేగంగా పీలుస్తూ.. వణుకుతూనే ఆ అమ్మాయి శరీరాన్ని సుతారంగా నిమిరాడు. ఆమెలో చిన్నపాటి కదలిక. వెంటనే సర్దు కుని పడుకుంది. ఈసారి అతను కాస్త ముందుకె ళ్లాడు. ఆ అమ్మాయి కళ్లు తెరిచింది. ఆ క్షణంలో అత నిలో విచక్షణ చచ్చిపోయింది. నెమ్మదిగా ఆ అమ్మాయి మీదకు ఒరిగిపోయాడు. ఆమె ప్రతిఘ టించలేదు. అంత చలిలోనూ అతని ఒళ్లంతా చెమ టతో ముద్దయిపోయింది. పది నిముషాల తర్వాత అతను ఆ ప్లాట్‌ఫాం వదలి వెళ్లిపోయాడు. జరిగిన సంఘటన పట్ల ఆ అమ్మాయి ఏ మాత్రం ఆందోళన చెందలేదు. చెదిరిన గుడ్డల్ని ఓసారి సర్దుకుని నిద్ర లోకి జారుకుంది.

* * *

ఆ తర్వాత చాలా రాత్రులు కరిగిపోయాయి. ఆ ప్లాట్‌ఫాం పైకి అరవింద్ రోజూ వస్తూనే వున్నాడు. ప్రతిరోజూ ఆతృతగా ప్లాట్‌ఫాం అంతా తిరుగుతూనే వున్నాడు. మరోసారి ఆ అమ్మాయి కనిపిస్తుందన్న దురాశ అతనిలో. ఏ మాత్రం ప్రతిఘటించని ఆ అమ్మాయి చర్య అతన్ని రెచ్చగొడుతోంది. మగా డిగా, ఓ అవకాశవాదిగా, ఓ కామాంధుడిగా ఆలోచి స్తున్నాడు. తప్పు చేశానన్న ఆలోచన లేదతనికి. మరో అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు. పగ లంతా ఎక్కడెక్కడో తిరిగి రాత్రికి బస్‌స్టేషన్‌కో, రైల్వే స్టేషన్‌కో చేరడం ఆ అమ్మాయికి అలవాటు. చాలా రోజుల నుండి ఆ జీవితానికి అలవాటు పడిపోయిం దామె. క్యారెక్టర్ కన్నా కడుపు నిండితే చాలనుకునే అమాయకత్వం ఆ అమ్మాయిది.

ప్రతిరోజూ ఆ ప్లాట్‌ఫాం మీదకు వస్తున్న అర వింద్ భార్య గురించి ఆలోచించకపోవడం విచి త్రమే. అరవింద్‌ను ఓ సారి నిలదీసిందామె. నేను మీ భార్యను. కలిసి పంచుకోవాల్సినవి, అనుభవించాల్సి నవి చాలా ఉన్నాయి. ఎప్పుడన్నా నాతో రెండు నిముషాలు మాట్లాడారా? మీరు ఎక్కడికి వెళుతు న్నారో, ఏం చేస్తున్నారో నాకు తెలియాలి. భార్య కోరుకుంటేనే మగాడు దగ్గరకొస్తాడా! నేనే మీ దారి లోకి రావాలంటే వస్తాను. మీరు మాత్రం అర్ధరాత్రి దాకా బయట తిరగకూడదు. నేను మీకు అనుకూ లంగా ఉండటానికే ప్రయత్నిస్తాను. నందిని ఓ మెట్టుదిగి మాట్లాడేసరికి అరవింద్ కళ్లలో గర్వం తొంగిచూసింది. అతనిలో ఉన్న మేల్ ఇగో సర్రున పడగ విప్పింది. ఓ క్షణం నందిని వైపు చూసి.. నీ కోసం నా ఆలోచనలు మార్చుకోను. నేనెలా ఉండా లనుకుంటానో అలాగే ఉంటాను అన్నాడతను కళ్లెగ రేస్తూ. ఇతను ఇంతేనా?

వస్తున్న కన్నీళ్లను బలవంతంగా ఆపుకుంటూ తనను తాను ప్రశ్నించుకుంది నందిని.

* * *

అరవింద్ ఆలోచనలు ఆ అమ్మాయి చుట్టూ తిరు గుతూనే వున్నాయి. ఆ అమ్మాయి కనిపిస్తే బాగుం టుందన్న కోరిక అతనిలో తీవ్రరూపం దాల్చింది. దానికి తోడు ప్రతిరోజూ పలకరించే ఒంటరితనం అతనిలో మరింత అసహనాన్ని నింపింది. భారంగా ఒళ్లు విరుచుకున్నాడు. అప్పటికే చాలా రాత్ర య్యింది. రొటీన్‌గా వచ్చిపోయే గూడ్సురైళ్లు, ఏవో ఒకటి రెండు ప్యాసింజర్ రైళ్లు తప్ప స్టేషన్‌లో పెద్దగా సందడి లేదు. తనున్న ప్లాట్‌ఫాం మాత్రం దాదాపు చీకటిని పరచుకుంది. అలవాటు ప్రకారం సిగరెట్ తీసి వెలిగించాడు. దూరంగా ఏదో అలికిడి. అతని ఆలోచనలు క్షణం సేపు ఆగిపోయాయి. తీక్ష ణంగా దృష్టినంతా ఆ వైపు నిలిపాడు. దృశ్యం స్పష్టంగా లేదు. లేచి నెమ్మదిగా అటువైపు అడుగులే శాడు.

ఎవరో నలుగురు వ్యక్తులు.. అస్పష్టంగా కంటికి కనిపించేసరికి చేతిలో ఉన్న సిగరెట్‌ను గట్టిగా రెండు సార్లు పీల్చి విసిరేసి వేగాన్ని పెంచాడు. దగ్గరగా.. వాళ్లకు.. ఇంకా దగ్గరగా వెళ్లాడు. ఏం జరిగిందో అర్థం చేసుకునే లోపు ప్లాట్‌ఫాం నుండి వేగంగా పరుగెట్టి వెనుకవైపు చీకటిలో కలిసిపోయారు వాళ్లు.

అప్పుడు చూశాడు! అక్కడే ఉన్న ఓ సిమెంట్ బల్లపై అచేతనంగా, నిస్సహాయంగా ఉన్న అమ్మా యిని. జుట్టు చెదిరిపోయి, గుడ్డలు చిరిగిపోయి దీనంగా చూస్తున్న ఈ అమ్మాయి తను వెతుకుతున్న అమ్మాయి ఒక్కరేనా? అనుమానం నిజమే అన్పిస్తోం దతనికి. చీకటిలో ఆ అమ్మాయి శరీరాన్ని తాకిన అనుభవం గుర్తొచ్చి ఆమెను ఇంకా దగ్గరగా గమనిం చాడతను. ఏదో ప్రశ్నిస్తున్నట్టు చూపుల్ని అతను తప్పించుకోలేక మౌనంగా వెనక్కి తిరిగాడు.

''సార్!'' పిలిచిందా అమ్మాయి.

ఏంటన్నట్టు ఓ క్షణం ఆగి చూశాడతను.

''వాళ్లు నన్ను దౌర్జన్యంగా అనుభవించారు. గింజుకునే ఓపిక కూడా నాకు లేదు. జ్వరమొచ్చిం దన్నా వినలేదు. ఒళ్లంతా నొప్పులు. తల తిరుగు తోంది. స్టేషన్ ముందుకు వెళ్లాలి. కాస్త సాయం చేస్తారా?'' దీనంగా అడిగిందామె.

అతను కాసేపు సందిగ్ధంలో ఉండిపోయాడు.

''మీకు దణ్ణం పెడతాను సార్! నాకు సాయం చేయండి సార్'' ఆమె వేడుకుంటోంది.

సరిగ్గా అదే సమయంలో ఎవరో ఇద్దరు వ్యక్తులు దూరంగా.. అతనున్న వైపు వస్తూ కనిపించారతనికి. ఆమె ఏడుస్తోంది. బాధతో మెలికలు తిరిగిపోతోంది. ఆమె రోదనలు గాల్లో కలిసిపోతున్నాయి. వస్తున్న వాళ్లను చూసి, ఓ క్షణం దీర్ఘంగా నిట్టూర్చి మరో సిగ రెట్ వెలిగించి, నెమ్మదిగా అడుగులేస్తూ చీకటిలో కలిసిపోయాడతను.

